తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

శుక్రవారం

12, జూన్, 2026

# మనోహరాబాద్ పారిశ్రామిక ప్రాంతాల్లో కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం?

- టీజీఐఐసి నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం
- బ్లాస్టింగ్‌తో ఇబ్బంది పడుతున్న రైతన్నలు
- కొండలను సైతం పిండి చేస్తున్న కాంట్రాక్టర్లు
- వందల ఎకరాల ఇండస్ట్రియల్ పార్క్ ఉన్న అధికార భవనానికి నోచుకోలేని దుస్థితి
- క్షేత్రస్థాయిలో అధికారుల తనిఖీలు కరువు





**మనోహరాబాద్ జూన్12 (జనంసాక్షి):** ఉమ్మడి తూప్రాన్ మండలంలో టిజిఐఐసి దాదాపుగా 697 నుండి 698 ఎకరాల విస్తీర్ణంలో రెండు ప్రధాన పారిశ్రామిక పార్కులు లేఅవుట్ ప్రాంతాలు ఉన్నాయి ఘనపూర్ ఇండస్ట్రియల్ పార్క్ సుమారు 134 ఎకరాలు కలిగి ఉంది.

పారిశ్రామిక ప్రాంతాల్లో కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరు మనోహరాబాద్ మండలంలో పారిశ్రామిక ప్రాంతల గ్రామాల చుట్టుపక్కల కాంట్రాక్టర్ల అధికారుల భయం లేకుండా బ్లాస్టింగ్లతో చెలరేపోతున్న కాంట్రాక్టర్లు చుట్టుపక్క గ్రామాల ప్రజలు బెబ్బేలు ఎత్తుతున్నారు రైతుల పొలాల్లో బోర్ బావిలు కూలిపోయి ఇబ్బందులు పడుతున్నారని అన్నదాతలు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు టిజిఐఐసి నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం పారిశ్రామిక ప్రాంతాల్లో ఏం జరుగుతుందని విషయం అధికారులకు తెలియకుండా బ్లాస్టింగ్లతో డ్రిల్లింగ్లతో ఇష్టారాజ్యంగా వ్యవహరించిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు కొండలను సైతం పిండి చేస్తున్న కాంట్రాక్టర్లు టిజిఐఐసి అధికారుల నిర్లక్ష్యంతో కొండాపూర్ తూప్రాన్ మండల ఘనపూర్ శివార్‌లో బ్లాస్టింగ్లులు నిర్వహిస్తుంటే అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా గ్రామాలను కాపాడాలని ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు తూప్రాన్ మండలం ఘనపూర్ శివారులో 134 ఎకరాల భూమిని పరిశ్రమలకు కేటాయించగా అందులో రోడ్లు చదునుచేస్తూ భారీ మనబ్లాస్టింగ్లు జరగడంతో మనోహరాబాద్ మండల గ్రామ శివారులో ఉన్న గ్రామాలు ధర్మరాజుపల్లి కోనాయిపల్లిపిటి వెంకటాపూర్ ఏజీ గ్రామాలకు ముప్పు వాటిల్లడంతో కాకుండా రైతుల పొలాల్లోకి కంకర, రాళ్లు పడటంతో పాటు బోరు బావులు కూలిపోతున్నాయని రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. కొండలను పిండి చేసే కాంట్రాక్టర్లు కోట్లాది రూపాయలు దండుకుంటూ గ్రామప్రజల పట్ల రైతుల పట్ల మానవత భావన లేకుండా కాసులు సంపాదిస్తూ అనేక ఇబ్బందులకు గురిచేస్తూ ప్రభుత్వం పట్టించుకునే దాఖలాలు కనబడటం లేదని పలువురి ఆరోపణ వందల ఎకరాల ఇండస్ట్రియల్ పార్క్ ఉన్న అధికార భవనానికి నోచుకోలేని దుస్థితిలో ఉందని ప్రజలు వాపోతున్నారు. పారిశ్రామిక పార్కులు క్లస్టర్లు సెజ్‌లు ఉన్నప్పటికీ రైతులు సమస్యలు చెప్పడానికి ప్రాంతీయ పారిశ్రామిక కార్యాలయం తప్పకుండా అవసరమే మనోహరాబాద్ మండలంలో వందల ఎకరాల పారిశ్రామిక పార్కులు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో అధికారులు విస్తృత తనిఖీలు కరువయ్యాయని ప్రజలు ఆవేదనం వ్యక్తం చేస్తూ త్వరలో పారిశ్రామిక అధికారులు అందుబాటులో ఉండి ప్రజలకు ఎల్లవేళలా సేవలకు అందుబాటులో ఉండాలని కోరారు.

---

# అభివృద్ధిలో దూసుకుపోతున్న

## మెదక్ స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

- ఇందిరమ్మ ఇంటి కల సాకారం..
- తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం
- 18వ వార్డులో ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం
- 20, 21వ వార్డుల్లో కొత్త బోర్ల ప్రారంభం
- ప్రజల అవసరాలే అభివృద్ధికి కొలమానం
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు



**మెదక్ జూన్ 11(జనంసాక్షి):** మెదక్ పట్టణ అభివృద్ధికి మరో ముందడుగు పడింది. ప్రజల ప్రాథమిక అవసరాల పరిష్కారమే లక్ష్యంగా మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు వరుస అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఒకవైపు పేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చుతూ 18వ వార్డులో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించగా, మరోవైపు 20,21 వార్డుల్లో నెలకొన్న తాగునీటి సమస్యకు పరిష్కారంగా కొత్త బోర్లను ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం అందించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే రోహిత్ రావు తెలిపారు.గురువారం 18వ వార్డులో నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి లబ్ధిదారుల కుటుంబంతో ఆనందాన్ని పంచుకున్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

20, 21వ వార్డుల్లో చాలా కాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే, వెంటనే స్పందించి కొత్త బోర్ల తవ్వకాలకు చర్యలు చేపట్టారు. ప్రారంభించిన బోర్ల ద్వారా వందలాది కుటుంబాలకు తాగునీటి సరఫరా మెరుగుపడుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన రాజకీయ జీవిత ధ్యేయమని ఎమ్మెల్యే రోహిత్ రావు స్పష్టం చేశారు. ప్రతి వార్డులో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నామని, ఎక్కడ సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కారం చూపుతున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి రాజీ ఉండదన్నారు. మెదక్ పట్టణంలోని అన్ని వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్య పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సూచనలను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు.ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవం, బోర్ల ప్రారంభ కార్యక్రమాల సందర్భంగా స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారం చూపుతున్న ప్రజాప్రతినిధిగా రోహిత్ రావు పేరు తెచ్చుకుంటున్నారని కొనియాడారు.

**అభివృద్ధి పథంలో మెదక్...**

పట్టణంతో పాటు నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లోనూ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, సంక్షేమం-అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ మెదక్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్,కౌన్సిలర్లు రాజమణి, మన్సురు, శశాంక్, తాహేర్, గౌస్ ఖురేషి, మాజీ మున్సిపల్ చైర్మన్ తోడుపునూరి చంద్రపాల్ నాయకులు భూపతి రాజ్ బొజ్జ పవన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

---

# కేంద్రం నిధులతోనే అభివృద్ధి : ఎంపీ.డీకే అరుణ

- కేంద్రం నిధులు ఇవ్వకపోతే రాష్ట్రంలో జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు



**నారాయణపేట జిల్లా బ్యూరో, జూన్ 11(జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోతే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు ఇచ్చేపరిస్థితి లేదని పాలమూరు ఎంపి డి కే అరుణ అన్నారు.మక్తల్ నియోజక వర్గంలో గురువారం ఆమె వివిధ అభివృద్ధి పనులను ప్రారంబించారు. ఈ సందర్భంగా మక్తల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు గ్రామ పంచాయతీల భవనాలు, అంగన్వాడీ భవనాలు, మహిళా సంఘాల భవనాలు, సీసీ రోడ్లు, ఉపాధి హామీలో 60శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్నదన్నారు.

అన్ని అభివృద్ధి పనులలో కేంద్రం నిధులు ఉన్నాయ న్నారు.కృష్ణా మండలానికి రైల్వే స్టాప్ ఏర్పాటు చేయించింది కేంద్ర ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు.అమృత్ పథకం లో డ్రైనే జీలు, త్రాగునీరు, చెరువుల పునరుద్ధరణ చేస్తుంది కేంద్ర ప్రభుత్వమే నన్నారు.భూ సేకరణ కాకపోవడం ద్వారానే రైల్వే ప్రాజెక్టుల ఆలస్యం జరుగుతుం దన్నారు.మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టులు పోరాటాలు చేసి సాధించుకున్నానన్నారు.పదేళ్లు పాలించిన బి ఆర్ ఎస్, రెండేళ్లలో కాంగ్రెస్ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పెండింగ్ పనులు పూర్తి చేయలేదనీ విమర్శిం చారు.

రేవంత్ రెడ్డి మాటలు నీటిమీద రాతలే.

ఆర్ అండ్ ఆర్ పనులు అనేక ప్రాజెక్టుల కింద పెండింగ్ లో ఉన్నాయన్నారు. కేసీఆర్ మాదిరిగానే రేవంత్ రెడ్డి మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారనీ విమర్శించారు.ఆరు గ్యారంటీలు అన్నారు. హామీలు చేసినవి ఎన్ని, ఒక్కో మహిళలకు 75 వేల బకాయిలు పడిందన్నారు.పెన్షన్ల పెంపు,కొత్త పెన్షన్‌లు లేవు అన్నారు.ఈ ప్రభుత్వం ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత కాంగ్రెస్ మూటగట్టుకుందన్నారు.కళ్యాణ లక్ష్మీ తులం బంగారం, నిరుద్యో గులకు ఉద్యోగాలు ఏది ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక చేసిన అప్పులు,అభివృద్ధి ఎంతో ప్రజలకు చెప్పాలనీ డిమాండ్ చేశారు. పాలమూ రు రంగారెడ్డి ప్రాజెక్ట్ జాతీయ హోదా అని మాట్లాడుతున్నారుజూరాల నుంచి నార్లపూర్‌కు అప్రోచ్ మార్చారనారు. మొదట రూపొందించిన ప్రాజెక్ట్ కానే కాదన్నారు. జూరాల నుంచి నీళ్లు తీసుకొని మహబూబ్ నగర్ పార్లమెంట్ తో పాటు రంగారెడ్డి జిల్లాకు నీళ్ళు ఇవ్వవచ్చు కదా.అన్నారు.పెండింగ్ ప్రాజెక్టులు ఎక్కడి గొంగళి అక్కడే ఉందన్నారు. రెండున్నర ఏళ్ళ అయిపోయింది ఇంకా ఎప్పుడూ చేస్తారు అనే ఆవేదన ప్రజల్లో ఉందన్నారు.పది వేల కోట్లు పెడితే మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలో మెజారిటీ గ్రామాల కు రోడ్లు వస్తాయనీ సీఎంగా ఉండి కనీసం అది కూడా చేయలేరా అని ప్రశ్నించారు.ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు కే .రతంగ్ పాండురెడ్డి,పగుడాకుల శ్రీనివాసులు ,జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాంరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల వసూళ్లను నియంత్రించాలి

**- ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి**

**- ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సంగెం మధు**




**బెజ్జంకి, జూన్11, (జనంసాక్షి):** తెలంగాణలోని అన్ని జిల్లాల్లో జూన్ 15 నుంచి విద్యాసంస్థలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అన్ని జిల్లాలలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచి తల్లిదండ్రులపై ఆర్థికభారం మోపుతున్నాయని ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సంగెం మధు ఆరోపించారు. విద్యను వ్యాపారంగా మార్చడం సరికాదని, అడ్మిషన్ ఫీజులు, ప్రత్యేక ఫీజులు, పుస్తకాలు, యూనిఫాంల పేరుతో అదనపు వసూళ్లను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత,తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, ఇతర మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రైవేట్ విద్యాసంస్థల అక్రమ ఫీజులపై జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రత్యేకదృష్టి సారించాలని, నిబంధనలు ఉల్లంఘించే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జూన్ 15 నుంచి దశలవారీ ఉద్యమం చేపడతామని సంగెం మధు అన్నారు.

# స్టేషన్ మాసాయిపేటలో రైలు ప్రమాదం

**- రెండు ముక్కలైన శరీర భాగం**





**వెల్దుర్తి, జూన్ 11 (జనంసాక్షి):** మాసాయిపేట్ మండల పరిధిలోని స్టేషన్ మాసాయిపేట్, రైల్వేస్టేషన్లో గురువారం తెల్లవారుజామున తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామనికి చెందిన దుందిగొల్ల దాస్( 28) రైలు నుంచి కాలు జారి పడి శరీరం రెండు ముక్కలై మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఇతనికి, భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని గ్రామస్తులు తెలిపారు. ఘటనపై స్టేషన్ మాస్టర్, కామారెడ్డి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం మేరకు కామారెడ్డి రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# అదనపు గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

**- గ్రామ సర్పంచ్ చైతన్య హనుమంత్ రెడ్డి**



**వెల్దుర్తి, జూన్ 11 (జనంసాక్షి):** వెల్దుర్తి మండలం ఆరేగూడెం గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆ గ్రామ సర్పంచ్ వేన్నవరం చైతన్య హనుమంత్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం ఆమె మాట్లాడుతూ గ్రామంలో నిరుపేద పిల్లలు విద్యను అభ్యసించేందుకు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఐదు తరగతులు ఉండగా 35 మంది విద్యార్థులు ఉన్నట్లు ఆమె తెలిపారు విద్య బోధనకు ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ తరగతుల వారిగా విద్యార్థులకు బోధించేందుకు గదులు లేవని ప్రభుత్వం స్పందించి తమ గ్రామానికి విద్యాబోధన సక్రమంగా జరిగేలా అదనపు గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆమె తెలిపారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**- వెల్దండ సీఐ రఘువీర్ రెడ్డి**



**వెల్దండ, జూన్11 (జనంసాక్షి):** వానాకాలం సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో మండలంలోని రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని వెల్దండ సీఐ రఘువీర్ రెడ్డి, ఏడీఏ మంజుల హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అదిక లాభం వస్తుందని ఆశపడి నకిలీ విత్తనాలను కొనుగోలు చేసిన తర్వాత ప్రభుత్వం నుంచి ఇలాంటి రాష్ట్ర పరిహారం రాదని రైతులకు తెలిపారు. లైసెన్స్ ఉన్న ఫర్టిలైజర్ దుకాణాల్లోనే విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు కొనుగోలు చేయాలన్నారు. కొన్న వాటికి రసీదులు తీసుకోవాలని సూచించారు. ఎమ్మార్పీ ధరలకే ఎరువులు, విత్తనాలు అమ్మాలని షాప్ యజమానులకు సూచించారు.

# బహిరంగ ప్రదేశాల్లో చెత్త పారవేయడం, కాల్చివేయడం అరికట్టాలి

**- తడి, పొడి వ్యర్థాలను వేరు చేసి విధానాన్ని కచ్చితంగా పాటించాలి**

**- సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి**

**- అధికారులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం**

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**




**సంగారెడ్డి, జూన్ 11(జనంసాక్షి):** బహిరంగ ప్రదేశాల్లో చెత్త పారవేయడం, చెత్తను కాల్చివేయడం వంటి చర్యలను పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి,జడ్పీసీఈవో,డివిజనల్ పంచాయతీ అధికారులు, కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, వైద్య ఆరోగ్య, పశుసంవర్ధక, డీఆర్డీఓ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... సుప్రీంకోర్టు ఆదేశాలు, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఘన వ్యర్థాల నిర్వహణను శాస్త్రీయ పద్ధతిలో అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాలు, పట్టణాల్లో ఉత్పత్తి అయ్యే తడి, పొడి వ్యర్థాలను వేరుచేసి సేకరించే విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఇంటింటి చెత్త సేకరణ, వ్యర్థాల రవాణా, ప్రాసెసింగ్ ప్రక్రియలను నిరంతరం పర్యవేక్షించాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త పారవేయడం, చెత్తను కాల్చివేయడం వంటి చర్యలను పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల పరిధిలో చెత్త పేరుకుపోయే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ నియమాల అమలును కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిరోధించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. రోడ్లపై చెత్త లేకుండా పరిశుభ్రతను కాపాడేందుకు నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు.కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో డంపింగ్ యార్డులు, వ్యర్థాల ప్రాసెసింగ్ కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ, మౌలిక వసతుల కల్పనపై కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

ఈ సందర్భంగా ఆయా మున్సిపాలిటీలలో ట్రేడ్ లైసెన్స్ ఫీజులు, ఆస్తి పన్ను వసూళ్లు, గత సంవత్సరం వసూళ్ల వివరాలపై మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.అడిషనల్ కలెక్టర్ పాండు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, జడ్పీ సీఈవో జానకి రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మల్లారెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, పశుసంవర్ధక, వైద్య ఆరోగ్య, డీఆర్డీఓ అధికారులు పాల్గొన్నారు.

# ఎరువుల విక్రయాలు నిలిపివేత

**- చాల్కి విక్రయ కేంద్రానికి నోటీసులు జారీ చేసిన మండల ఏఓ**





**న్యాల్‌కల్, జూన్ 11, (జనంసాక్షి):** వివిధ రకాల ఎరువుల విక్రయాలకు సంబంధించి నిబంధనలకు విరుద్ధంగా పలు రికార్డులను సక్రమంగా నిర్వహించని కారణంగా మండలంలోని చాల్కి ప్రధాన కూడలి వద్ద గల శ్రీ సాయిబాబా ఎరువులు, విత్తనాల విక్రయ కేంద్రం డీలర్‌కు మండల వ్యవసాయ అధికారి అభినాష్‌వర్మ నోటీసులు జారీ చేశారు. షాపులో నిలువున్న 568 యూరియా బస్తాలను వారంరోజుల పాటు విక్రయించవద్దని నోటీసులు జారీచేసి, ఎరువుల విక్రయాలు జరక్కుండా ఆపివేశారు. గురువారం జిల్లా వ్యవసాయ ఉన్నతాధికారుల ఆదేశం మేరకు మండలంలోని న్యాల్‌కల్, చాల్కి, తదితర గ్రామాల్లోని ఎరువులు, విత్తనాల విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విక్రయకేంద్రాల్లో రికార్డులను పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎరువులు, విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అధిక ధరలకు విక్రయిస్తే రైతులు తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా స్టాక్ బోర్డులు, స్టాక్ రిజిస్టర్లు, విక్రయ రిజిస్టర్లను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే ఎరువులు, విత్తనాలను విక్రయించాలని ఆదేశించారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలు, ఎరువులకు సంబంధించి అవసరమైన కొనుగోలు బిల్లులను రైతులకు ఇవ్వాలని, లేనియెడల చర్యలు తప్పవని హెచ్చరించారు.

# తంగిడిలో ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం



**కృష్ణ, జూన్ 11 (జనంసాక్షి):** కృష్ణ మండలం తంగిడి గ్రామంలో గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో, వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి, పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి, తంగడి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల సహకారంతో సోమవారం గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించామని వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి వ్యవస్థాపకులు అల్కూరి రవికుమార్ తెలిపారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా మండలం అధ్యక్షుడు రాజప్ప గౌడ, తంగేడి సర్పంచ్ లింగప్ప, ఉప సర్పంచ్ కీరప్ప,పాఠశాల ప్రధానోపాధ్యాయులు విరూపాక్ష ,ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు సుమారు 40మంది వరకు ఉచిత కంటి పరీక్షలు చేపట్టగా దాదాపు 15మంది వరకు శస్త్ర చికిత్స కోసం రాంరెడ్డి కంటి ఆసుపత్రికి తరలించామని అన్నారు. వాకిటి శ్రీహరి అన్న సేవాసమితి ఆధ్వర్యంలో ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా చాలా గ్రామాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, చాలా మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేపట్టామని చెప్పారు. సహకరించిన మంత్రి వాకిటి శ్రీహరికి లబ్దిదారులకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో హనుమంతరాయ, వాదిరాజ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సర్ఫరాజ్, సురేష్, డీలర్ చాంద్ ఆనంద్, గ్రామ సెక్రెటరీ వీరేశ, వార్డు సభ్యులు , వైద్య సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయను కలిసిన ఈర్ల రాజు



**అమీన్‌పూర్, జూన్ 11 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయను అమీన్‌పూర్ భాజపా మండల అధ్యక్షులు ఈర్ల రాజు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలం లో పార్టీ బలోపేతం, మండల పరిధి లో చేపట్టాల్సిన సంస్థాగత కార్యక్రమా లు, ప్రజా సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్లు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ప్రజ లకు అవగాహన కల్పించాలని బండారు దత్తాత్రేయ సూచించినట్లు ఈర్ల రాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ ఆశీస్సులు పొందిన ఈర్ల రాజు పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను
### సద్వినియోగం చేసుకోవాలి

**- మక్తల్ సిఐ రామ్‌లాల్**



**మక్తల్, జూన్ 11 (జనంసాక్షి) :** మక్తల్ సర్కిల్ పరిధిలోని మక్తల్, ఊట్కూరు మాగనూరు కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో చాలా కాలంగా కోర్టులో పెండింగ్‌లో వున్న కేసుల పరిష్కారం కోసం మక్తల్ కోర్టులో కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్‌ను సద్వి నియోగం చేసుకోవాలని మక్తల్ సీఐ రామ్ లాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20వ తేదిన జాతీయ న్యాయ సేవాధికార సంస్థ అధ్వర్యంలో మక్తల్, నారాయణపేట కోర్టుప్రాంగణాల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ లోక్ అదాలత్ ద్వారా చట్టరీత్యా రాజీకి అర్హమైన క్రిమినల్ కేసులతో పాటు రాజీపడదగిన సివిల్ కేసులు, భూ వివాదాలు, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్‌ఫండ్ కేసులు, చెక్‌బౌన్స్‌కేసులు, వైవాహిక కేసులు, తగాదాలు, అన్ని రకాల ట్రాఫిక్ కేసులకు సంబంధించి జాతీయ లోక్ అదాలత్ నందు ఇరువర్గాల కక్షీదారులు అంగీకారయోగ్యమైన సత్వర పరిష్కారం ఈ లోక్ అదాలత్ ద్వారా పొందవచ్చని తెలిపారు. ఇరువర్గాల కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగించుకోని సమస్య లను పరిష్కరించుకోవాలని లోక్ అదాలత్ ద్వారా రాజి కుదుర్చుకుంటేనే రాజమార్గమని తెలిపారు. మరిన్ని వివరాలను లోకల్ పోలీస్ స్టేషన్ అధికారులను సంప్రదించాల్సిందిగా సిఐ సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**- సర్పంచ్ సూర్యకుమార్**



**మక్తల్, జూన్ 11 (జనంసాక్షి):** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం మక్తల్ మండలంలోని గోలపల్లి స్థానిక ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వ హించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తామని, తమ పిల్లలను స్థానికంగా ఉండే ప్రభుత్వ బడిలో చేర్పించాలని పిలుపు నిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న వివిధ విద్యా పథకాల గురించి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఇంటింటి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ తమ పిల్లలను ప్రభుత్వ బడికి పంపిస్తే ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, మధ్యాహ్న భోజనం, ఉదయం అల్పాహారం తోపాటు పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే శ్రీనివాసులు, ఇందిరా, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ బాలసుధమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అటవీ సంపదను కాపాడుకుందాం..

**- ఎఫ్ ఆర్ ఓ దివ్య**




**నర్సాపూర్, జూన్ 11 (జనంసాక్షి) :** అటవీ సంపదను కాపాడు కోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎఫ్ఆర్ఓ దివ్య పేర్కొ న్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 11వ రోజు కార్యక్రమంలో భాగంగా నర్సాపూర్ రేంజ్ ఆఫీసర్ దివ్య ఆధ్వర్యంలో గురువారం నర్సాపూర్ ఫారెస్ట్ అర్బన్‌పార్క్‌లో వన దర్శిని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. పరిరక్షణ ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాలు ప్లాస్టిక్ నివారణ చెట్ల పెంపకం పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యత గురించి అవగాహ న కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సమీక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సిద్దిరాంమ్ సింగ్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సాయిరాం, రాజమణి, శ్రీధర్ ,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ డిగ్రీ కళాశాల లెక్చరర్ సురేష్ కుంపు మాస్టర్ ఆమె అర్బన్ పార్క్ సిబ్బంది క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇటుక బట్టీలకు రేషన్ బియ్యం

**శివ్వంపేట, జూన్ 11 (జనంసాక్షి):** శివ్వంపేట మండలం రూప్లాతండాలో ఉన్న ఇటుక బట్టీల వద్ద గురువారం లింగోజిగూడ తండాకు చెందిన మలావత్ పాండు ఆటో డ్రైవర్, లింగోజిగూడ గ్రామ పరిసర ప్రాంతాలలో రేషన్ బియ్యాన్ని తక్కువ ధరలకు కొనుగోలు చేసి, ఇటుక బట్టిల వద్ద పనిచేసే కూలీలకు అధిక ధరలకు విక్రయిస్తూ, అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్నాడని శివంపేట పోలీసులకు నమ్మదగిన సమాచారం వచ్చింది. దీంతో వెంటనే స్పందించిన శివంపేట ఎస్ ఐ మధుకర్ రెడ్డి తమ సిబ్బందితో కలిసి వెళ్లి ఆ ప్రాంతంలో తనిఖీలు నిర్వహించగా, మలావత్ పాండు తన బజాజ్ ఆటోలో 8 రేషన్ బియ్యం సంచులు తీసుకెళ్తూ పట్టుబడ్డాడు. అనంతరం అతడి నుంచి స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యాన్ని శివంపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయమై తగు చర్యల నిమిత్తం సివిల్ సప్లై అధికారులకు సమాచారం అందజేశారు. ఈ ఘటన పై ఫిర్యాదు రాగానే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్ఐ తెలిపారు.

## దేవాలయ భూముల బహిరంగ వేలం



**ఉర్కొండ, జూన్ 11, (జనంసాక్షి);** మండలంలోని జకినాలపల్లి గ్రామం లోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ భూములు గురువారం రోజు ఈవో సత్యచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ శేఖర్ యాదవ్, గ్రామ ప్రజల సమక్షంలో దేవాలయ భూముల బహిరంగ వేలం నిర్వహించారు. వేలంలో 11మంది పాల్గొన్నారు. 27 ఎకరాల గుంటల భూమిని వేలం వేశారు. 5-20 ఎకరాలకు గాను గుండ్లపల్లి ముత్యాలు వేలంలో 39 వేలకు దక్కించుకున్నారు. 22 ఎకరాలకు గాను పోలే జైపాల్ 2లక్షల 18వేల ఐదు వందలకు దక్కించుకున్నారు. వేలంలో పాల్గొని భూమిని తీసుకున్న వారు 50శాతం డబ్బులు 24 గంటల్లో చెల్లించాలని లేని పక్షంలో పాటదారుని రద్దుచేసి మళ్లీ వేలం నిర్వహిస్తామని ఈవో సత్య చంద్రారెడ్డి గ్రామస్తుల సమక్షంలో తెలియజేయడం జరిగింది.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం
### అందజేసిన గంగపుత్ర సంఘం



**చిన్నశంకరంపేట జూన్ 11(జనంసాక్షి):** చిన్న శంక రంపేట్ మండలం చందం పేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మద్దర్ల ఎల్లం మృతి చెందగా గంగపుత్ర సంఘం తరపున రూ.16,223 వేల రూపా యలు బాధిత కుటుంబానికి అందజేశారు. నిరుపేద కుటుంబాలకు అండగా గంగపుత్ర సంఘం ఎల్లవేళలా ఉంటుందని గంగపుత్ర సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా...




**జోగులాంబ గద్వాల జిల్లా, జూన్11(జనంసాక్షి):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 సంవత్సరాల విశ్వసనీయ, అభివృద్ధి, ప్రజా సంక్షేమ పాలనపై పత్రికా విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం 12 సంవత్సరాల పాలనలో దేశవ్యాప్తంగా ప్రజల్లో పెరిగిన విశ్వాసం గురించి ప్రజలకు తెలియజేస్తూ నరేంద్ర మోడీ 12 సంవత్సరాల పాలనలో దేశ నాయకత్వం భారతదేశ ప్రజల మధ్య ఏర్పడిన విడదీయరాని బంధాన్ని విశ్వాసాన్ని ప్రజల్లో నింపుతూ దేశంలో బిజెపి నేతంలోని ఎన్డీఏ లో భాగంగా దేశవ్యాప్తంగా 22 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలలో ప్రజలకు సేవ చేయడం ఎంతో ఆనందదాయకం అని, 2014లో దేశ ప్రజలు నరేంద్ర మోడీ మొదటిసారిగా ఆశీర్వదించి దేశానికి సేవ చేయడానికి ఢిల్లీకి పంపారని, ప్రధాని మోదీ ప్రజల అప్పగించిన బాధ్యతను ప్రజల యొక్క భవిష్యత్తును దేశ ఆర్థికతను తీర్చిదిద్దే దిశగా ముందుకు సాగారు. గత 12 సంవత్సరాలుగా మోడీ ప్రభుత్వం సబ్కా సాత్ సబ్కా వికాస్ సబ్కా విశ్వాస్ అనే నినాదంతో ప్రజల సంక్షేమ పాలనకు పునాదిగా మార్చిందని,ప్రభుత్వ పథకాలు కేవలం తగ్గడానికి పరిమితం చేయకుండా దేశ ప్రజల యొక్క ప్రయో జనాలను దృష్టిలో పెట్టుకుని చివరి వ్యక్తికి చేరేలా 100% సంతృప్తి పరచడమే లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు,జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి , రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, అక్కల రమాదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్,కౌన్సిలర్ శాలన్న తదితరులు ఉన్నారు.

## ఖాళీలను భర్తీ చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం : రోడ్డెక్కుతున్న నిరుద్యోగ యువత



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్11 (జనంసాక్షి):** నిరుద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందనే ఆరోపణలు ప్రధాన ప్రతిపక్షాలు, విద్యార్థి సంఘాల నుంచి తీవ్రస్థాయిలో వ్యక్తమవుతున్నాయి. ఉద్యోగాల భర్తీలో తీవ్ర జాప్యం జరుగుతోందని, ఏళ్ల తరబడి నోటిఫికేషన్లు రాకపోవడంతో లక్షలాది మంది యువత వయోపరిమితి కోల్పోయి రోడ్డున పడుతున్నారని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గద్వాల జిల్లా కేంద్రంలోని గ్రంథాల యంలో నిరుద్యోగులతో కలిసి నిరసన తెలపారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ ఎన్నికలప్పుడు ఉద్యోగ నోటిఫికేషన్లకు ఎలాంటి అప్లికేషన్ ఫీజులూ ఉండవని నమ్మబలికి, తీరా అధికారంలోకి వచ్చాక రూ. 200 ఉన్న టీజీ పీఎస్సీ ఉద్యోగ అప్లికేషన్ ఫీజును ఏకంగా రూ. 1,000కి పెంచిన కాంగ్రెస్ సర్కార్ నిరుద్యోగుల ఉసురు పోసుకుంటుందని అన్నారు.గతంలో కెసిఆర్ ప్రభుత్వంలో కేవలం అప్లికేషన్ ఫీజులు 200 రూ.లు మాత్రమే ఉండేది.కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లో అప్లికేషన్ ఫీజులు 400% అంటే 1000రూ. లకు పెంచడం ముమ్మాటికీ నిరుద్యోగు లను నిండా ముంచడమే.ఇది నిరుద్యోగుల ద్రోహి ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తామని నమ్మబలికి నిరు ద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేసిన దుర్మార్గపు ప్రభుత్వం మూడు సంవత్సరాల్లో కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసిన ఉద్యోగాలు 16,978 మాత్రమే జాబ్ కాలెండర్ పేరుతో మోసం నిరుద్యోగులకు 4000 నిరుద్యోగ భృతి మోసం విద్యార్థినిలకు స్కూటీలు మోసం మెగా డీఎస్సీ మోసం. నిరుద్యోగులతో గద్దెనెక్కిన మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం నేడు నిరుద్యోగులను నిండా ముంచుతుంది జాగ్రత్త నిరుద్యో గులారాని పెంచిన అప్లికేషన్ ఫీజులను తగ్గించే వరకు నిరుద్యోగుల పక్షాన బీఆర్ఎస్వి నిరంతరం పోరాటం చేస్తుందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగులు నటరాజు, నరసింహ, ఇమ్రాన్, చక్రి, సునీల్, రాము, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఆదర్శ మార్కెట్‌గా పటాన్చెరు వ్యవసాయ మార్కెట్..

- త్వరితగతిన దుకాణాల సముదాయాల నిర్మాణ పనులు..
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి







**పటాన్చెరు, జూన్ 11 (జనంసాక్షి):** పటాన్చెరు ప్రాంత అభివృద్ధి, వ్యాపార విస్తరణ, మరియు ఉపాధి అవకాశాల పెంపు లక్ష్యంగా పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. గురువారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పర్యటించారు. యార్డు పరిధిలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయ మార్కెట్ యార్డు ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. నాటి నుండి నేటి వరకు మార్కెట్ అభివృద్ధికి దశలవారీగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్నామని తెలిపారు. 20 కోట్ల 46 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 172 దుకాణాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. నిర్దేశించిన గడువుల్లోగా వీటిని పూర్తిచేసి లైసెన్స్ వ్యాపారస్తులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు.
భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మేకల మండి, చేపల మార్కెట్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మేకల మండితో పాటు ఆధునిక స్లాటర్ హౌస్‌తో పాటు ఎస్‌టీపీ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. మార్కెట్‌లో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు.
మేకల మండి ఏర్పాటు కోసం మార్కెట్ సమీపంలోని రైల్వేశాఖకు చెందిన 38 ఎకరాలను మార్కెట్ శాఖకు బదలాయించాలని గతంలో అప్పటి మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ద్వారా కేంద్రానికి విన్నవించడం జరిగిందని తెలిపారు. అతి త్వరలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసి భూమి కేటాయింపు అంశంపైన చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాయికాడి విజయ్‌కుమార్, మార్కెటింగ్ విభాగం డిఈ రవీందర్, మార్కెట్ కార్యదర్శి సునీల్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపూర్‌లో ఘనంగా బడిబాట కార్యక్రమం

- ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి
- ఎంఈఓ తారా సింగ్




**నర్సాపూర్, జూన్ 11 (జనంసాక్షి):** నర్సాపూర్ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో గురువారం ఇంటింటి అడ్మిషన్ల నమోదు ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతి ఇంటికి తిరిగి తల్లిదండ్రులను విద్యార్థులను ప్రత్యక్షంగా కలుసుకున్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరుతూ కొత్త అడ్మిషన్లను నమోదు చేయాలని కోరారు. ముఖ్యఅతిథిగా ఎంఈఓ తారా సింగ్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి బడిబాట కార్యక్రమం ఎంతోగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రభుత్వ బడుల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్య అందుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత సౌకర్యాలు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, ఉచిత యూనిఫాం, ఉచిత పోష్టికారా బ్రేక్‌ఫాస్ట్, రుచికరమైన మధ్యాహ్న భోజనం, పీఎం శ్రీ పాఠ శాలల, ప్రత్యేకత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సౌమ్య నాయక్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ముస్లిం మహిళ వివాహానికి సహాయం అందించిన హెల్పింగ్ హాండ్స్



**చేర్యాల, జూన్ 11, (జనంసాక్షి):** చేర్యాల పట్టణానికి చెందిన నిరుపేద మహ్మద్ షాదుల్లా కుటుంబం వృత్తిపరంగా పరుపులు కుడుతూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కూతురు. షాదుల్లా కూతురు వివాహం ఇటీవల కుదురు గా వివాహానికి ఇబ్బంది పడుతున్నా విషయం తెలుసుకున్న హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ వంద కిలోల బియ్యం సాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో నీల శివకుమార్ గుప్తా, అయిత సంపత్ కుమార్ గుప్తా, అయిత రామగుప్త అయిత లక్ష్మణ్ గుప్తా, షాదుల్లావారి బంధువులు పాల్గొన్నారు.

# అక్రమంగా భూమి బదిలీపై కలెక్టర్‌కు ఫిర్యాదు



**కృష్ణ, జూన్ 11 (జనంసాక్షి):** కృష్ణ మండలం ముడుమాల్ దొడ్డి గ్రామంలో 36 ఎకరాల అసైన్డ్ భూమి అక్రమ బదిలీ పై గురువారం జిల్లా కలెక్టర్‌కు వాకిటి అంజనేయులు ముదిరాజ్ ఫిర్యాదు చేశారు. సాగు చేయకుండానే రైతు బంధు, పీఎం కిసాన్ నిధుల లూటీ చేశారని పేర్కొన్నారు. పిఓటి యాక్ట్ ప్రకారం భూమిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం నారాయణపేట జిల్లా, కృష్ణ మండలం ముడుమాల్ దొడ్డి గ్రామంలోని సర్వే నంబర్ 68 లో గల సుమారు 36 ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ (నిషేధిత) భూమి అక్రమ బదిలీలకు గురైందని, దీనిపై సమగ్ర విచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని జ్యోతిరావు పూలే బీసీ సంఘం వ్యవస్థాపకులు వాకిటి అంజనేయులు ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వాకిటి అంజనేయులు ముదిరాజ్ మీడియాతో మాట్లాడుతూ కీలక అంశాలను వెల్లడించారు. ముడుమాల్ దొడ్డి గ్రామంలోని సర్వే నంబర్ 68లో ఉన్న 36 ఎకరాల భూమి చట్టబద్ధంగా బదిలీ చేయడానికి వీల్లేని అసైన్డ్ నిషేధిత భూమి. తెలంగాణ అసైన్డ్ భూముల (బదిలీ నిషేధ) చట్టం – 1977 ప్రకారం ఈ అక్రమాలను అడ్డుకోవాల్సిన బాధ్యత స్థానిక తహశీల్దార్‌పై ఉందన్నారు.. దీనిపై గత నెల 14 నాడు కృష్ణ మండల తహశీల్దార్ శ్రీనివాస్‌కు ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. సాగు లేదు కానీ ప్రభుత్వ నిధుల దోపిడీ, రికార్డుల ప్రకారం సదరు భూమి ఆన్‌లైన్‌లో ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఎలాంటి వ్యవసాయ సాగు జరగడం లేదన్నారు. అధికారిక 'పంచనామా' నిర్వహిస్తే ఈ విషయం స్పష్టమవుతుందన్నారు. భూమి సాగులో లేనప్పటికీ, కొందరు వ్యక్తులు అక్రమంగా రైతుబంధు,రైతు భరోసా పీఎం కిసాన్ ,రైతు బీమా వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లక్షలాది రూపాయల ప్రజా ధనాన్ని అక్రమంగా పొందుతూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారన్నారు. చనిపోయిన వారి పేరిట కూడా అక్రమంగా రైతు బీమా క్లెయిమ్ మొత్తాన్ని వసూలు చేసినట్లు అనుమానాలు ఉన్నాయన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే



**మల్దకల్, జూన్ 11 (జనంసాక్షి):** మండలం పరిధిలోని పాల్వాయిగ్రామంలో గురువారం ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశం కార్యక్రమానికిఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూనూతన ఇందిరమ్మ ఇల్లును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించుకుంటే డబ్బులు రావని అపోహలు వద్దు ఇల్లు రానివారికి ఎవరు కూడా ఆందోళన చెందవద్దని, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాట్లాడుతూఎన్నో ఏళ్ళుగా మా సొంతింటి కల ప్రజాపాలన సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి మాకు చాలా సంతోషంగా ఉన్నది మేము ఎల్లప్పుడూ సీఎంకి,మంత్రికి ఎమ్మెల్యేకి రుణపడి ఉంటామని వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు రమేష్ నాయుడు,మాజీ ఎంపీపీ విజయ్,మాజీ సర్పంచ్ మహబూబ్,నాయకులు అజయ్,జీవన్ రెడ్డి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విదేశాలలో ఉద్యోగాల భర్తీకి అర్హులైన వారి నుండి దరఖాస్తుకు ఆహ్వానం

- జిల్లా ఉపాధి కల్పనాధికారిని జి.ప్రశాంతి

**గద్వాల నడిగడ్డ, జూన్ 11(జనంసాక్షి) :** తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఇజ్రాయెల్ దేశంలోని ఆరోగ్య సంస్థల్లో స్టాఫ్ నర్స్ ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి జి. ప్రశాంతి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఉద్యోగాలు ఇజ్రాయెల్‌లో ఉండగా మహిళలకు 90% పురుషులకు 10 % అవకాశాలు కల్పించబడుతున్నాయని తెలిపారు. అభ్యర్థుల వయస్సు 25 నుండి 45 సంవత్సరాల మధ్య ఉండాలని పేర్కొన్నారు. ఏ ఎన్ ఎం, జి ఎన్ ఎం, ఎంపీ డబ్ల్యూహెచ్, డిప్లొమా ఇన్ పేషెంట్ కేర్ లేదా బి.ఎస్సి నర్సింగ్ విద్యార్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అభ్యర్థులు ఇంటర్మీడియట్ స్థాయి ఆంగ్ల భాషా పరిజ్ఞానం కలిగి ఉండటంతో పాటు ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్స్, క్లినిక్‌లు లేదా ఇతర ఆరోగ్య సంస్థల్లో నర్సింగ్ సేవల అనుభవం కలిగి ఉండాలని తెలిపారు.
ఎంపికైన అభ్యర్థులకు నెలకు సుమారు 5,880.02 చీ×ూ వేతనం లభిస్తుందని, ఇది సుమారు 2,000 అమెరికన్ డాలర్లు లేదా రూ.1.93 లక్షలకు సమానమని పేర్కొన్నారు. ఉద్యోగ ఒప్పంద కాలం రెండు సంవత్సరాలు ఉంటుందని, నివాసం, వైద్య బీమా తదితర సదుపాయాలు ఇజ్రాయెల్ ప్రభుత్వ నిబంధనల ప్రకారం కల్పించబడతాయని తెలిపారు.
ఆసక్తి గల అభ్యర్థులు తమ పూర్తి బయోడేటా ను tomcomglobal@gmail.comకు పంపాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 9440052081, 9440051763, 9440052592, 9440049645 నంబర్లను సంప్రదించవచ్చన్నారు

## నేడు మండలానికి ఎమ్మెల్యే కసిరెడ్డి రాక



**వెల్దండ, జూన్ 11 (జనంసాక్షి):** వెల్దండ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో 2026 జూన్ 12 శుక్రవారం ఉదయం 10:00 గంటలకు సర్పంచులకు, మండలస్థాయి,డివిజన్ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారని ఈ సమావేశానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రానున్నట్లు గురువారం మండల పార్టీ అధ్యక్షుడు హరికిషన్ నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 1:00 గంటలకు కల్వకుర్తి క్యాంపు కార్యాలయంలో మండల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులు, షాదీ ముబారక్ చెక్కులను అందించనున్నారు. తదుపరి 2:00 గంటలకు కల్వకుర్తి క్యాంపు కార్యాలయంలో సర్పంచులకు, మండల స్థాయి మరియు డివిజన్ స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారన్నారు.ఈ సమావేశానికి మండలంలోని గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## కర్నూల్ నుండి గచ్చిపాడు కంచిపాడు వీలుగా మారమునగాల వరకు బస్సును నడపండి



**గద్వాల నడిగడ్డ, జూన్ 11 (జనంసాక్షి);** కర్నూల్ నుండి కంచిపాడు మీదిగా మారుమూల వరకు బస్సు నడపాలని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రీజనల్ మేనేజర్ పి. సంతోష్ కుమార్ కి వినతి పత్రం ఇవ్వడతో సోమవారం నుండి బస్సును నడుపుతారని హామీ ఇచ్చినట్లు, ఉండవల్లి మండలానికి ఒక కొత్త బస్సును త్వరలో ఏర్పాటు చేస్తామని అన్నారని వారన్నారు, ఈ కార్యక్రమంలో సురవరం సుధాకర్ రెడ్డి సతీమణి బి.వి విజయలక్ష్మి, జోగులాంబ గద్వాల జిల్లా సిపిఐ కార్యదర్శి బి. ఆంజనేయులు, సిపిఎం మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి బాలకృష్ణ, ఏఐటీయూసీ మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి పి. సురేష్, సిపిఐ ఉండవెల్లి మండల కార్యదర్శి నాగార్జున, గద్వాల ఏఐటిసి నాయకులు పాముల ఆంజనేయుడు, రైతు సంఘం సభ్యులు మహిళా సంఘం నేత అరుణ ,అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా చెన్నకేశవులు



**జడ్చర్ల, జూన్ 11 (జనంసాక్షి):** జడ్చర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నూతన అధ్యక్షుడిగా గొల్లపల్లి గ్రామానికి చెందిన ఎడ్ల చెన్నకేశవులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పసుల రాజు బుధవారం చెన్నకేశవులుకు నియామక పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి ఎడ్ల చెన్నకేశవులు కృషి చేయాలని ఆకాంక్షించారు. బాధ్యతలు చేపట్టిన చెన్నకేశవులు మాట్లాడుతూ తనను మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమించేందుకు కృషి చేసిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టానానికి, జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ అధిష్టానం ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, రాబోయే రోజుల్లో మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పట్టణంలో విద్యుత్ అంతరాయం

**మక్తల్, జూన్ 11 (జనంసాక్షి) :** మక్తల్ కేంద్రంలో ఈనెల 12వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటల నుండి 01 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని మక్తల్ ఏఈ రామకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని సబ్ స్టేషన్ లో లైన్లు మరమ్మతులు కారణంగా విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ తెలిపారు. కావున పట్టణ విద్యుత్ వినియోగదారులు, వ్యాపార సముదాయం యజమానులు సహకరించాలని ఆయన కోరారు.

# వన మహోత్సవానికి మొక్కలు సిద్ధం

**- 29 గ్రామపంచాయతీలలో 1,85,000 మొక్కలు**

**ఇటిక్యాల, జూన్ 11(జనంసాక్షి):** పర్యావరణ పరిరక్షణకు చెట్లు పెంచడం వల్ల వాతావరణ కాలుష్యాన్ని నివారించాలని ఉద్దేశంతో ప్రత్యేక మొక్కలు నాటడం జరుగుతుంది. అందులో భాగంగా ఇటుకల మండలంలో లక్ష్యాన్ని నిర్దేశించి సంబంధిత శాఖ అధికారులు ప్రతి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నర్సరీలు ఏర్పాటు చేసి మొక్కలు పెంచడం జరుగుతుంది. వర్షాలు ప్రారంభమైతే మనం అవసర కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు. ఉమ్మడి ఇటిక్యాల మండలంలో 29 గ్రామ పంచాయతీలు ఉండగా ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ఐదువేల మొక్కలు నాటాలని లక్ష్యం. ఈ ఏడాది ఉమ్మడి మండలంలో 1,85,000 మొక్కలు నాటాలని సంబంధిత అధికారులు ఆదేశించడంతో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినట్లు సంబంధిత అధికారులు తెలుపుతున్నారు. గ్రామీణ స్థాయిలో మొక్కల సంరక్షణ ఉపాధి సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులకు నర్సరీ నిర్వహణపై అటవీశాఖ అధికారులు మొక్కలను ఏ విధంగా సంరక్షించాలని తదితర అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. వనవాసం నిర్వహణకు సిద్ధంగా ఉండాలని ఇటీవల డిఆర్డిఓ ముసాయిదా బేగం,



మండల ప్రత్యేక అధికారి సునందలు ఇటిక్యాల, కోదండపురం గ్రామాలలో పెంచుతున్న నర్సరీలను పరిశీలించడం జరిగింది.

**మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉన్నాం : శరత్ కుమార్, ఏపీఓ ఇటిక్యాల**

రోహిణి కార్తలు కొద్దిపాటి వర్షం కురిసినప్పటికీ భూమిలో తేమ తగ్గిపోవడం, మార్గశిర కార్తెలో వర్షాలు పడితే వనమహోత్సవం ప్రారంభిస్తాం.ఉమ్మడి మండలంలో లక్ష 35వేల మొక్కలు సిద్ధంగా ఉన్నాయి. ఇటిక్యాల నర్సరీలో అదనంగా 50వేల మొక్కలు దాకా ఉన్నాయి. పర్యావరణ పరిరక్షణకు తమవంతు బాధ్యతగా పచ్చదనంను పెంచేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు.

## పునరావాస పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

**- ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ**

**- కె.శివకుమార్ నాయుడు**



**నారాయణపేట జిల్లా బ్యూరో జూన్ 11(జనంసాక్షి):** నారాయణపేట జిల్లాకు సంబంధించిన వివిధ ఇరిగే షన్ ప్రాజెక్టుల భూసేకరణ, పునరావాసం, పెండింగ్ అంశాలపై గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక, పునరావాసం, భూసేకరణ కమిషనర్ కె.శివకుమార్ నాయుడు అధ్యక్షతన భూసేకరణ, ఇరిగేషన్, సర్వే ,భూ రికార్డుల శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

సమావేశంలో భీమా ప్రాజెక్టుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను తక్షణమే పూర్తిచేసి, సంబంధిత భూములను ఇరిగేషన్ శాఖకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే కోయిల్‌సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

భీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టుల పరిధిలో భూసేకరణకు అవసరమైన నిధుల మంజూరు కోసం ప్రభుత్వానికి వెంటనే ప్రతిపాదనలు పంపాలని సంబంధిత చీఫ్ ఇంజనీర్‌కు కమిషనర్ సూచించారు. భూసేకరణ ప్రక్రియలో నిధుల కొరత కారణంగా ఎటువంటి జాప్యం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అదేవిధంగా మక్తల్-నారాయణపేట-కోడంగల్ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని, ఇరిగేషన్‌శాఖ పరిధిలో ఇంకా ఏవైనా పెండింగ్ రిక్విజిషన్లు ఉన్నట్లయితే వాటిని వెంటనే భూసేకరణ అధికారులకు అందజేసి తదుపరి చర్యలు చేపట్టేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. జూరాల ప్రాజెక్టు పరిధిలోని అనుగొండ, అంకెన్‌పల్లి, దాదన్‌పల్లి పునరావాస కేంద్రాలకు సంబంధించిన భూసేకరణ, అభివృద్ధి పనుల పురోగతిని కూడా సమీక్షించారు. పునరావాస కేంద్రాలలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్వాసిత కుటుంబాలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ కె. శివకుమార్ నాయుడు మాట్లాడుతూ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో అమలవుతున్న ఇరిగేషన్ ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత గల ప్రాజెక్టులుగా గుర్తించిందన్నారు. రైతులకు సాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, అందువల్ల పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే పునరావాస కేంద్రాలలో రహదారులు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, డ్రైనేజీ తదితర అన్ని మౌలిక సదుపాయాలను కల్పించి, నిర్వాసిత కుటుంబాలకు మెరుగైన జీవన వాతావరణం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ సి. హెచ్. ప్రియాంక మాట్లాడుతూ, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా భూసేకరణ, పునరావాస పనులను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీను, భీమా, కోయిల్ సాగర్ ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్, భీమా ప్రాజెక్టు సూపరింటెం డింగ్ ఇంజనీర్ శ్రీధర్, కోయిల్‌సాగర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రతాప్ సింగ్, ప్రత్యేక ఉప కలెక్టర్ ఎల్. రాజేందర్ గౌడ్, ఆర్డీవో రమేష్, సహాయ సంచాలకులతో పాటు ఇరిగేషన్, భూసేకరణ, సర్వే శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో హరినామ సంకీర్తనలు

**మల్దకల్ జూన్ 11(జనంసాక్షి):** ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో అధిక జేష్ఠ మాస సందర్భంగా గురువారం శ్రీ శేషదాస భజన మండలి ఆధ్వర్యంలో హరినామ సంకీర్తనలు భజనలు ఆలపించారు. గద్వాలకు చెందిన శ్రీ శేషదాస భజన మండలి సభ్యులు స్వామివారి దేవాలయంలో పూజలు,అర్చనలు నిర్వహించి దేవాలయంలో హరివాళ సేవ,భజనలు నిర్వహించి మంగళ హారతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, శ్రీశేషదాసుల వంశస్థులు దీరేంద్ర దాస్,శశాంక,పట్వారి అరవిందరావు,



మధుసూదనాచారి,రమేష్ చారి,రవి మహిళా భక్తులు పాల్గొన్నారు.

# ఏషియన్ చాంపియన్ షిప్‌లో మెరిసిన గిరిజన విద్యార్థులు



**పుల్కల్, జూన్ 11(జనంసాక్షి):** ఈనెల ఏడో తేదీ నుంచి 9వ తేదీ వరకు జరిగిన మూడవ ఏషియన్ ఆత్యా-పత్యా ఛాంపియన్ షిప్ లో సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని లాల్ సింగ్ నాయక్ తండా కు చెందిన రమావత్ ప్రకాష్ స్వర్ణ పథకం సాధించాడు. భూటాన్ లో నిర్వహించిన ఆత్యా-పత్యా ఏషియన్ షిప్ లో పాల్గొని స్వర్ణ పథకం సాధించిన రమావత్ ప్రకాష్ ను, దాసు గడ్డ తండాకు చెందిన నేనావత్ బిందును సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అభినందించారు. మారుమూల ప్రాంతం నుంచి జాతీయస్థాయిలో దేశానికి, రాష్ట్రానికి జిల్లాకు పేరు ప్రతిష్ట తీసుకొచ్చారని ఈ సందర్భంగా వారిని కలెక్టర్ కొనియాడారు.

## గోపాల్‌పేట సమీపంలో అదృశ్యమైన వ్యక్తి శవం లభ్యం



**- రేవల్లి, జూన్ 11 (జనంసాక్షి) :** గత కొన్ని రోజులుగా అదృశ్యమైన వ్యక్తి శవమై కనిపించిన ఘటన గోపాల్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ విషాద ఘటన మండల పరిధిలో కలకలం రేపింది.పోలీసులు, బాధితుల వివరాల ప్రకారం ఏదుట్ల గ్రామానికి చెందిన దొబ్బల శాంతయ్య (58), అనే వ్యక్తి గత రెండు నెలల క్రితం కూలి పని నిమిత్తం శ్రీకాకుళం వెళ్లాడు. మే 19న మధ్యాహ్నం సమయంలో తిరిగి గ్రామానికి చేరుకున్నప్పటికీ, ఇంటికి మాత్రం రాలేదు. కుటుంబ సభ్యులు అతని కోసం చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎంత వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదు. దీంతో అతని కుమారుడు శ్రీనివాసులు ఈ నెల 4వ తేదీన గోపాల్‌పేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు 'మ్యాన్ మిస్సింగ్' కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శుక్రవారం మండల పరిధిలోని బుద్దారం గండి సమీపంలో ఒక పురుషుడి మృతదేహం లభ్యమైంది. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, అది అదృశ్యమైన శాంతయ్య మృతదేహంగా గుర్తించారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, అక్కడే పోస్ట్‌మార్టం నిర్వహించారు. శాంతయ్య మరణానికి గల కారణాలపై గోపాల్‌పేట పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి.శశిధర్ తెలిపారు.

## ఉపాధ్యాయుల ఇంటింటి ప్రచారం




**మల్దకల్ జూన్ 11(జనంసాక్షి):** "ప్రైవేటు స్కూల్ వద్దు.. ప్రభుత్వ పాఠశాల ముద్దు" అనే నినాదంతో జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గురువారం బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం 2026-27 విద్యా సంవత్సరానికి గానూ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచేందుకు ఉపాధ్యాయులు,సిబ్బంది గ్రామంలోని ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం మెరుగైన వసతులు కల్పిస్తున్నట్లు తల్లిదండ్రులకు వివరించారు.కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా పీఎం శ్రీ స్కూల్‌లో డిజిటల్ విద్య, నాణ్యమైన బోధన అందుబాటులో ఉందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు వేలకు వేలు ఫీజులు కట్టి ఆర్థికంగా నష్టపోవద్దని, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఉచిత,నాణ్యమైన విద్యను అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల చెంతకే న్యాయం - పట్టణంలోనే కోర్టు నిర్మాణం

**- జిల్లా కలెక్టర్‌కు బీజేపీ వినతి**

**గద్వాల జోగులాంబ, జూన్ 11(జనంసాక్షి):** జిల్లా కోర్టు సముదాయాన్ని అనంతపురం గుట్టల వద్ద నిర్మించకుండా, ప్రజలకు అందుబాటులో ఉండే గద్వాల పట్టణ సమీపంలో ఏర్పాటు చేయాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, బిజెపి జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా బిజెపి పార్టీ జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి జిల్లా కలెక్టర్ తో మాట్లాడుతు జిల్లా కోర్టు ప్రజలకు సులభంగా చేరుకునే ప్రాంతంలో ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రస్తుతం ప్రతిపాదిత అనంతపురం గుట్టల ప్రాంతం పట్టణానికి సుమారు 9 కిలోమీటర్ల దూరంలో ఉండటంతో పాటు భూసమీకరణ, గుట్టల తొలగింపు, లెవెలింగ్ పనుల కోసం అదనంగా రూ 19 కోట్ల భారీ ప్రజాధనం ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొంది.ఈ నేపథ్యంలో జిల్లా కోర్టు నిర్మాణానికి ఆర్‌డీవో కార్యాలయం పరిసర ప్రాంతం లేదా కేఎల్‌ఐ అతిథి గృహం (గెస్ట్ హౌస్) సమీపంలోని ప్రభుత్వ స్థలం వంటి ప్రత్యామ్నాయ స్థలాలను పరిశీలించి



రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపాలని బీజేపీ ప్రతినిధులు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ప్రజలకు సులభ రాకపోకలు, ప్రభుత్వ కార్యాలయాలకు సమీపం, మరి ముఖ్యంగా భద్రతపరమైన అవసరాలను దృష్టిలో ఉంచుకుని కోర్టు సముదాయ నిర్మాణానికి తగిన నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు.జిల్లా కోర్టు సముదాయం నిర్మాణాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదని, అయితే అది ప్రజా ప్రయోజనాలు, అందుబాటు, రక్షణ వంటి విషయాలను దృష్టిలో ఉంచుకుని గద్వాల పట్టణ సమీపంలోనే ఏర్పాటు చేయాలన్నదే భారతీయ జనతా పార్టీ డిమాండ్ అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు ,జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, శ్యామ్ రావ్,కౌన్సిలర్లు శాలన్న, చంద్ర శేఖర్, మండల అధ్యక్షుడు శ్రీనివాస్,బిజెపి సీనియర్ నాయకులు అనిల్, బాబు రెడ్డి, అనిమి రెడ్డి,బాలేశ్వర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,అశోక్ రెడ్డి,రామకృష్ణ, తదితరులు హాజరయ్యారు.

# ఉపాధి భద్రత కరువై గద్వాల ప్రాంతాల్లో కార్మికుల వలసలు

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 11 (జనంసాక్షి):** చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు (ఏడి) ఇందిర ను బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి స్నిగ్ధ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు, కార్యదర్శి ఎగ్బోటీ రవికుమార్ తదితరులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

ఈ సందర్భంగా స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూ గద్వాల జిల్లాలో చేనేత కార్మికులు అధిక సంఖ్యలో ఉన్నారని, వారి సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రతి అర్హుడైన కార్మికుడికి చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాబోయే చేనేత ఎన్నికల అంశాలతో పాటు సంఘాల వ్యవహారాలు, కార్మికులకు అందాల్సిన సమాచారం గురించి ఏడి ఇందిరాతో చర్చించారు.

చేనేత కార్మికులకు సంబంధించిన ఏ సమాచారం అయినా మధ్యవర్తుల ద్వారా కాకుండా అధికారికంగా ప్రెస్ నోట్‌ల ద్వారా తెలియజేస్తే జిల్లాలోని ప్రతి కార్మికుడికి అవగాహన కలుగుతుందని స్నిగ్ధ రెడ్డి ఏడికి సూచించారు. అలాగే చేనేత కార్మికులకు పెన్షన్ వంటి సంక్షేమ పథకాలు పొందేందుకు అవసరమైన చేనేత గుర్తింపు కార్డులు అర్హులైన వారికి త్వరగా అందేలా చూడాలని కోరారు.

దీనిపై ఏడి ఇందిర స్పందిస్తూ చేనేత కార్మికుల సంక్షేమానికి తమశాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. గుర్తింపు కార్డుల



కోసం కార్మికులు దరఖాస్తు చేసుకుంటే సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఉన్నతాధికారులకు సమాచారం అందిస్తారని, అనంతరం అర్హులకు కార్డులు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు నిజమైన చేనేత కార్మికులకే అందేలా చూస్తామని, ఎవరికీ అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీమన్నారాయణ, బీజేపీ జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీడీ ఫ్యాక్టరీలలో పనిచేసే ప్యాకర్స్ వేతనాలు పెంచాలి

**అమరచింత, జూన్11 (జనంసాక్షి):** బీడీ ప్యాకర్స్ వేతనాలు పెంచాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ ప్యాకర్స్ వర్కర్స్ యూనియన్ టి. యు. సి.ఐ. ఆధ్వర్యంలో బీడీ పరిశ్రమకు నిలయమైన చిన్న చింతకుంట మండలంలో ఈ రోజునుండి నిరవధిక సమ్మెకు పునుకోవడం జరిగింది.




ఈ సమ్మెను ఉద్దేశించి తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ టి. యు. సి. ఐ. రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.ఎన్. దేవదానం, వనపర్తి జిల్లా కార్యదర్శి, ఉమ్మడి జిల్లా నాయకులు రాజులు మాట్లాడుతూ... బీడీ పరిశ్రమలలో పనిచేస్తున్న బీడీ ప్యాకింగ్ వర్కర్స్ కు తగిన వేతనం లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. అదేవిధంగా ఎన్నో ఏళ్లుగా ఫ్యాక్టరీలో పని చేస్తున్న ప్యాకర్స్ కు పి.ఎఫ్. సౌకర్యం కూడా కల్పించడం లేదు ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరిగిపోతున్న పరిస్థితులలో ఇట్టి వేతనాలు సరిపోక కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారు కనుక బీడీ పరిశ్రమ యజమానులు తక్షణమే బీడీ ప్యాకర్స్ యొక్క సమస్యలు పరిష్కరించి ప్రస్తుతం ఉన్న ధరల కనుగుణంగా వారికి వేతనాలు పెంచాలని అదేవిధంగా ప్యాకర్స్ కార్మికులకు పీ.ఎఫ్. అమలు చేయాలని పి.ఎఫ్. కార్డ్స్ ఇవ్వాలని తదితర సమస్యల పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సమ్మె సందర్భంగా డిమాండ్ చేస్తున్నాం. లేనిచో ఈ యొక్క సమ్మెను యధావిధిగా కొనసాగిస్తామని హెచ్చరిస్తున్నాం.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ ప్యాకర్స్ వర్కర్స్ యూనియన్ టి. యు. సి.ఐ. అధ్యక్షులు గోపిరెడ్డి, ఉపాధ్యక్షులు సుందర్,. ప్రధాన కార్యదర్శి బ్రహ్మం,సహాయ కార్యదర్శి రవి, కోశాధికారి కురుమూర్తి, గుండన్న, రామచంద్రి, ఇక్బాల్, కృష్ణయ్య గౌడ్, బీస్, కురుమూర్తి, ఎల్లన్న, రఫీ తదితరులు పాల్గొన్నారు.

